జగిత్యాల జిల్లా మల్యాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

వరికి 500 బోనస్ ఏదీ?

- మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ
- ప్రభుత్వ వైఖరి వల్లే మిల్లర్లకు ధాన్యం
- బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

మల్యాల, ఏప్రిల్ 11 : ప్రస్తుత యాసంగి సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆయన జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఆలోచనతోనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను ఏర్పాటు చేయడం లేదని విమర్శించారు. తద్వారా పలువురు రైతులు ప్రైవేట్ డీలర్లను, నేరుగా రైస్‌మిల్లులకు అమ్ముకొని నష్టపోతున్నారని తెలిపారు. బోనస్ మాట దేవుడెరుగు.. కనీసం మద్దతు ధరనైనా రైతులకు దక్కేలా కొనుగోలు కేంద్రాల్లో త్వరితగతిన ధాన్యం తూకం వేయాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నేత ఇంటిపై దాయాదుల దాడి

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 11 : నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలోని జొన్నలబొగుడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు రాత్లావత్ మంగమ్మపై ఆమె దాయాదులు కాంగ్రెస్ వర్గీయుల సహకారంతో గురువారం దాడిచేశారు. మంగమ్మ సాతాపూర్ రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 135లో ఇంటిని నిర్మించుకున్నది. ఇంటి నిర్మాణానికి గ్రామపంచాయతీ, తహసీల్దార్ కార్యాలయం నుంచి నాలా అనుమతి ఉన్నది. కాగా, అధికార పార్టీ నాయకుల అండదండలతో దాయాదులు తన ఇంటిపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మంగమ్మ తెలిపారు. గురువారం మంగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై సతీశ్ పేర్కొన్నారు. కాగా, మంగమ్మ భర్త రాజునాయక్‌పై బుధవారం కాంగ్రెస్ వర్గీయులు దాడులు చేయడంతో గాయాలపాలై దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. అధికారులు విచారించి తమకు న్యాయం చేయాలని మంగమ్మ కోరుతున్నారు.

పూలే ఆశయాలే కేసీఆర్ ఆచరణ

- బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి విశేషకృషి
- అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక టికెట్లు
- బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ అమలుచేయాలి
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సబ్‌ప్లాన్ ప్రవేశపెట్టాలి
- జ్యోతిరావు పూలే జయంతిలో కేటీఆర్
- పూలే ఆశయాలు కేసీఆర్ నెరవేర్చారు : పొన్నాల లక్ష్మయ్య
- కాంగ్రెస్ బీసీలకు చేస్తున్నదేమీ లేదు : మధుసూదనాచారి



పూలే 197వ జయంతి సందర్భంగా గురువారం తెలంగాణభవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, నేతలు మధుసూదనాచారి, పొన్నాల, కర్నె, శ్రీనివాస్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్, వాసుదేవరెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను పదేండ్ల పాలనలో కేసీఆర్ ఆచరణలో పెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషిచేయడంతోపాటు అన్నివర్గాల విద్యార్థులకు సమున్నతమైన విద్యావకాశాలు కల్పించి ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దారని వివరించారు. తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కేటీఆర్‌తోపాటు పలువురు సీనియర్ నేతలు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాలం, సమయంతో పని లేకుండా నిరంతరం ప్రజాసేవలోనే గడిపిన సంఘసంస్కర్తల్లో పూలే మొదటివరసలో ఉంటారని కొనియాడారు. కుల వివక్షను, ఇతర అసమానతలను పారదోలేందుకు చదువొక్కటే మార్గమని నమ్మి, ఆ దిశగా సమాజాన్ని చైతన్యం చేశారని వివరించారు. పూలే ఆశయాలకు అనుగుణంగా కేసీఆర్ చదువుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. వెయ్యికిపైగా గురుకులాలను ఏర్పాటుచేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజన, వసతి ఏర్పాట్లు చేయించారని, ఒక్కొక్క విద్యార్థిపై ఏడాదికి రూ.1.20 లక్షలు ఖర్చు చేశారని వివరించారు. ఉన్నత విద్య కోసం డిగ్రీ కళాశాలలు స్థాపించారని, విదేశీ విద్య కోసం వెళ్లేవారికి రూ.20 లక్షల చొప్పున సుమారు పదివేల మందికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల పేరిట ఆర్థికసాయం చేశారని గుర్తుచేశారు. విద్య ద్వారా వచ్చే ప్రయోజనాలను సమాజంలోని అన్ని వర్గాలకు అందించారని పేర్కొన్నారు.

పదేండ్లలో బడుగు, బలహీనుల్లో వికాసం

జ్యోతిబాపూలే చూపిన బాటలో విద్య, ఉపాధి అవకాలు కల్పించడమే కాకుండా పదేండ్ల పాలనలో బడుగు, బలహీనవర్గాల కోసం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని కేటీఆర్ తెలిపారు. అన్ని కులాల వృత్తులను ప్రోత్సహించి పల్లెసీమలకు ప్రాణం పోశారని చెప్పారు. దేశంలో ఎక్కడాలేనంతగా తెలంగాణలో జీవాల సంపద పెరడగానికి కేసీఆర్ కారణమని, రూ.11వేల కోట్లతో గొర్రెల పంపిణీ చేపట్టారని వివరించారు. నేతన్నలను చేనేతమిత్ర, నేతన్నకు చేయూత వంటి పథకాల ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకున్నదని పేర్కొన్నారు. గౌడన్నలకు చెట్ల పన్నులు మాఫీ, నీరాపాలసీ, ప్రమాదబీమా వంటివి కేసీఆర్ అమలుచేశారని గుర్తుచేశారు.ఎంబీసీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేశారని అన్నారు. 'అధికారంలో ఉన్నప్పుడు అన్నార్థులను ఆదుకోవాలి' అనే దృఢ సంకల్పంతో ఇతర బలహీనవర్గాలకు బీసీబంధు, మైనార్టీబంధు, దళిత బంధు వంటివి తీసుకొచ్చి.. వారి అభ్యున్నతికి విశేష కృషిచేశారని కొనియాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి అత్యధికంగా బీసీలకు సీట్లు ఇచ్చామని, ఎంపీ ఎన్నికల్లో కూడా బీసీలకు 50% సీట్లు కేటాయించామని తెలిపారు. ఇలా ఎన్నో చర్యలు, పథకాల ద్వారా పూలే ఆశయాలకు కేసీఆర్ తన ఆచరణ ద్వారా ఘన నివాళి అర్పించారని తెలిపారు.

కాంగ్రెస్ బీసీలకు చేస్తున్నదేమీ లేదు

బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది జ్యోతిబాపూలే అని మాజీ స్పీకర్ మధుసూదనాచారి కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అనేక హామీలిచ్చినా బీసీలకు చేస్తున్నది ఏమీ లేదని విమర్శించారు. బీసీలను రాజకీయాల కోసమే వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీపై బడుగు, బలహీన వర్గాలు కన్నెర్ర చేయడం ఖాయమని హెచ్చరించారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని చెప్పారు. సమాజంలో అసమానతలను తొలగించేందుకు పూలే స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, కర్నె ప్రభాకర్, మాజీ ఎంపీ రాపుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పటోళ్ల శశిధర్‌రెడ్డి, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, దూదిమెట్ల బాలరాజు, కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, మన్నే గోవర్ధన్, విప్లవ్‌కుమార్, నియాజ్ పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'బీసీ డిక్లరేషన్'ను సాధ్యమైనంత త్వరగా అమలుచేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ డిక్లరేషన్‌లలో ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు. జ్యోతిబాపూలే పేరిట బీసీ సబ్‌ప్లాన్ తీసుకొస్తామని, బడ్జెట్‌లో ఏటా రూ.20 వేల కోట్లు, ఐదేండ్లలో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారని, కానీ, ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వాటి ప్రస్తావనే రాలేదని దుయ్యబట్టారు. వచ్చే శాసనసభా సమావేశాల్లో బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీ మేరకు ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయాలని, ప్రతి మండల కేంద్రంలో ఆధునిక గురుకులాలు ఏర్పాటు చేస్తామన్న మాటను నిలుపుకోవాలని సూచించారు. అంబేద్కర్ విగ్రహం మాదిరిగానే జ్యోతిబా పూలే 200వ జయంతి నాటికి ఆయనకు సమున్నత విగ్రహం భారీస్థాయిలో ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు.

నిబద్ధత కలిగిన నేత కొప్పుల: కేటీఆర్

అపారమైన అనుభవం, నిబద్ధత కలిగిన నేత కొప్పుల ఈశ్వర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. విజయవంతమైన నాయకులుగా ఎదగాలని కాంక్షించే యువతకు ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. '80వ దశకం చివర్లో సాధారణ సింగరేణి కార్మికుడిగా తన వృత్తిని ప్రారంభించిన ఈశ్వర్.. కార్మికుల హక్కుల కోసం పోరాడారు. 90వ దశకం చివర్లో 2001లో టీఆర్ఎస్‌లో చేరారు. 2004 లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై, 20 ఏండ్ల లో కేసీఆర్ ప్రభుత్వంలో చీఫ్‌విప్‌గా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. కొప్పుల ఈశ్వర్ బీఆర్ఎస్ తరపున పెద్దపల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. పెద్దపల్లి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అవకాశం ఆయనకు కల్పిస్తారని ఆశిస్తున్నాను' అని కేటీఆర్ పేర్కొన్నారు.

పూలేకు భారతరత్న ప్రకటించాలి

జయంతిరోజున జాతీయ సెలవు ఇవ్వాలి : వక్తలు

హైదరాబాద్, ఏప్రిల్11 (నమస్తే తెలంగాణ): సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలేకు భారత రత్న పురస్కారం ప్రకటించాలని పలువురు వక్తలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూలే 198వ జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, వివిధ ప్రజా, కులసంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల కోసం పూలే చేసిన కృషిని ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో 150 అడుగుల పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన పేరిట సంఘ సంస్కర్తలకు అవార్డులు ప్రదానం చేయాలని కోరారు. పూలే జయంతిని జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆయా వేడుకల్లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కార్యదర్శి మాయాదేవి, బీసీ గురుకులాల కార్యదర్శి సైదులు, ఎంబీసీ కార్పొరేషన్ ఎండీ అలోక్‌కుమార్, ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం, వివిధ బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌కు బీఆర్ఎస్ సమన్వయకర్తలు

హైదరాబాద్, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల కోసం అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్తలను నియమిస్తున్నది. దీనిలో భాగంగా నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు ఏడుగురు సమన్వయకర్తలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం నియమించారు.

అసెంబ్లీ నియోజకవర్గం	సమన్వయకర్త
నాగర్‌కర్నూల్	వాల్యానాయక్
గద్వాల	ఇంతియాజ్ అహ్మద్
అలంపూర్	దేవర మల్లప్ప
కల్వకుర్తి	చాడ కిషన్‌రెడ్డి
వనపర్తి	బైకాని శ్రీనివాస్‌యాదవ్
అచ్చంపేట	నవీన్‌కుమార్‌రెడ్డి
కొల్లాపూర్	డాక్టర్ ఆంజనేయులుగౌడ్

పార్టీ మారితే చావుడప్పు కొడతాం

- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందే
- దానం, కడియం, తెల్లంపై వేటు వేయాల్సిందే
- వారిపై ఫిర్యాదు చేస్తామంటే స్పీకర్ అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు
- పోస్ట్, మెయిల్ ద్వారా పిటిషన్ పంపించాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కౌశిక్‌రెడ్డి , కోవ లక్ష్మి

గురువారం తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద.చిత్రంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయించిన ఎమెల్యేలు రాజీనామా చేయకపోతే వారి ఇండ్లముందు ధర్నాలు చేస్తామని, చావుడప్పులు కొడతామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హెచ్చరించారు. ఈ విషయంలో ఎవ్వర్నీ వదిలే ప్రసక్తే లేదని చెప్పారు. 'పార్టీలు మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో ఉరికించి కొట్టాలి. నడిబజారులో ఉరితీయాలి' అంటూ గతంలో చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉండాలని సవాల్ చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, కోవ లక్ష్మి మీడియా సమావేశం నిర్వహించారు. కేపీ వివేకానంద మాట్లాడుతూ.. సొంత పార్టీ ఎమ్మెల్యేలపై నమ్మకం లేకనే రేవంత్‌రెడ్డి ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలని కోరేందుకు తమకు స్పీకర్ సమయం ఇవ్వడం లేదని ఆరోపించారు. దీంతో లీగల్ టీమ్‌తో సంప్రదించి, రిజిస్టర్ పోస్టులోనూ, మెయిల్ ద్వారా స్పీకర్ కార్యాలయానికి పిటిషన్ పంపించినట్టు వెల్లడించారు. పార్టీ మారిన వారిపై వెంటనే అనర్హత వేటు వేయాలని కోరినట్టు తెలిపారు. అనర్హతల పిటిషన్లపై మూడు నెల్లలో సరైన నిర్ణయం తీసుకోవాలనే సుప్రీం కోర్టు వ్యాఖ్యలను కూడా జత చేశామని చెప్పారు. హిమాచల్‌ప్రదేశ్‌లో పార్టీ ఫిరాయించిన వారిని అనర్హులుగా అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఎలాంటి పోరాటం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పుకు రాజకీయ రంగు పులుమితే ఎక్కడిక క్కడ ధర్నాలు, దీక్షలు చేస్తామని, వెనకడుగు వేయబోమని హెచ్చరించారు.

ఫిరాయింపుదారులకు డిపాజిట్లు దక్కవు

దానం నాగేందర్ పార్టీ మారిన అంశంపై మార్చి 18న స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని, ఆయన ఎలాంటి చర్య తీసుకోకపోవడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తెలిపారు. ఆ కేసు వచ్చే సోమవారం వాదనకు వస్తుందని, దానం నాగేందర్‌తోపాటు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు తప్పదని జోస్యం చెప్పారు. హైకోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తంచేశారు. ప్రజాపాలనంటూ గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో పిటిషన్ తీసుకునేందుకు స్పీకర్ కార్యాలయం భయపడుతున్నదని పేర్కొన్నారు. పార్టీ మారినోళ్లకు సిగ్గు, శరం ఉంటే, మొగొళ్లే అయితే, దమ్ము, ధైర్యం ఉంటే వెంటనే రాజీనామా చేసి, మళ్లీ పోటీకి సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ మూడు నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని, ఫిరాయింపుదారులకు డిపాజిట్లు కూడా రాకుండా అడ్డుకుంటామని చెప్పారు.

నాపై తప్పుడు ప్రచారం: కోవ లక్ష్మి

ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా సరిగ్గా అమలు చేయలేక ఎమ్మెల్యేలు పార్టీ మారుతున్నారనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆగ్రహం వ్యక్తంచేశారు. తాను పార్టీ మారుతున్ననానే వార్తల్లో నిజం లేదని చెప్పారు. తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. 'మేము అడవి బిడ్డలం. మాట మీద ఉంటాం. కేసీఆర్ సార్‌తోనే ఉంటాం. ప్రజా సమస్యల మీద కచ్చితంగా పోరాడతాం' అని చెప్పారు. ప్రజల సమస్యలు విన్నవించేందుకు మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులను కలిస్తే పార్టీలు మారుతున్నారని ప్రచారం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పార్టీ మారబోనని, మీడియా కూడా జాగ్రత్తగా వార్తలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మపురిలో మీడియాతో మాట్లాడుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం

- ప్రజల విశ్వాసం కోల్పోయింది
- బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, ఏప్రిల్ 11: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంతా అస్తవ్యస్తంగా మారిందని, నాలుగు నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ముస్లింలంటే చిన్నచూపు చూస్తున్నదని, రంజాన్ పండుగ వేళ కనీసం తోఫాలు కూడా ఇవ్వరా? అని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని మతాలను సమానంగా చూసి, ముస్లింలకు పెద్దపీట వేసి, అండగా నిలిచిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. గురువారం ఆయన జగిత్యాల జిల్లా ధర్మపురిలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు ఇవ్వకుండా, రైతుబంధు, రుణమాఫీ, పంటకు రూ.500 బోనస్ హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో టెయిల్ ఎండ్ ప్రాంతాలకు కూడా సాగునీరం దించినట్టు తెలిపారు. తమ హయాంలో ఎక్కడా ఎకరం కూడా ఎండిన దాఖలాలు లేవని అన్నారు. ఏడాదికి 1.20 కోట్ల ఎకరాల్లో పంటలు పండించుకున్నామని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పాలనలో సాగునీరందక యాసంగిలో 20 లక్షల ఎకరాలకుపైగా పంటలు ఎండిపోయాయని ఆవేదన చెందారు. రైతులు కన్నీరు పెడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే 209 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. గ్రామాల్లో తాగునీటి కష్టాలు నెల రోజుల నుంచే మొదలయ్యాయని విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.200 కోట్ల నిధులను కాంగ్రెస్ సర్కారు రద్దు చేసిందని ఆరోపించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని, తాము చేసిన అభివృద్ధిని చూసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

81 ఏండ్ల బామ్మ.. ఏకంగా 41 సార్లు ఓటు!

'ఓటు' విలువను గుర్తుచేస్తున్న కర్ణాటక వృద్ధురాలు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత భవిష్యత్తును నిర్ణయించేది ఓటు. అయితే, స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లయినా ఏ సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇప్పటికీ నూరు శాతం పోలింగ్ రికార్డవ్వలేదు. అయితే, ఓటు విలువను భవిష్యత్తు తరాలకు చాటి చెప్పున్నారు కర్ణాటకకు చెందిన 81 ఏండ్ల వృద్ధురాలు చిన్నమ్మ. చామరాజనగర్ జిల్లాలోని చిక్కాటి గ్రామానికి చెందిన ఈమె.. ఇప్పటివరకూ 41సార్లు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. గ్రామ, జిల్లా పంచాయతీ, అసెంబ్లీ, లోక్‌సభ ఇలా జరిగిన ప్రతీ ఎన్నికలోనూ ఆమె ఓటింగ్‌లో పాల్గొనేవారు. ఆరోగ్యం బాగోలేని సందర్భాల్లో కుటుంబసభ్యుల సాయంతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకొన్నట్టు చెప్పిన చిన్నమ్మ.. ఓటేయడం యువత బాధ్యత అంటూ పేర్కొన్నారు.

ఆర్టీసీ ఇష్టారాజ్యం.. ప్రయాణికుల అవస్థలు

పండుగలు, సెలవు రోజుల్లో అర్ధాంతరంగా బస్సులు రద్దు • ప్రయాణికులు ఎక్కువగా ఉండరనే సాకులు

బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు • డిమాండ్ ఉన్న రూట్లలో ఏసీ బస్సులు నడపని యాజమాన్యం

హైదరాబాద్, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ) : టీఎస్ఆర్టీసీ నిర్ణయాలతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. సెలవు రోజుల్లో జనాలు తక్కువగా ఉంటారనే ఉద్దేశంతో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బస్సులను ఆర్ధాంతరంగా రద్దు చేస్తుండడంతో గంటల తరబడి రోడ్లపై నిలబడాల్సిన పరిస్థితి వస్తున్నది. ఆన్‌లైన్ టికెటింగ్, ట్రావెలింగ్ యాప్‌లు అందుబాటులోకి తెస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్న యాజమాన్యం బస్సుల రద్దు సమాచారాన్ని మాత్రం కేవలం డ్రైవర్లు, కండక్టర్లు, అధికారులకు వాట్సాప్ గూపుల్లో మెసేజ్‌లు పెట్టి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా మంగళవారం ఉగాది పండుగ నాడు బస్సులు తక్కువగా నడపడంతో సాయంత్రం 6.30గంటలకు ఇండ్లకు చేరాల్సిన ప్రయాణికులు రాత్రి 11గంటలకు చేరుకున్నారు. బస్సులు రద్దు కావడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తున్నదని, ఇదే అదనుగా సాధారణ సమయాల్లో కంటే మూడింతలు రేట్లు పెంచుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారు బస్‌పాసులు ఉన్నప్పటికీ పండుగ వేళ ఎలాగైనా ఇంటికి చేరాలనే ఉద్దేశంతో తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చిందని వాపోయారు. ఈ విషయమై స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్లను సంప్రదిస్తే.. తమదేమీ లేదని.. రీజియన్ మేనేజర్లు చెప్పినట్లే నడుచుకుంటున్నామంటూ సమాధానం దాటవేస్తున్నారు.

డిమాండ్ ఉన్న రూట్లలో ఏసీ బస్సులు లేవు..

ప్రస్తుతం ఎండలు మండుతున్నా గ్రేటర్ పరిధిలో ఏసీ బస్సులు ఎక్కేందుకు ప్రయాణికులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఏసీ బస్సులకు ఆదరణ ఉంటుందని అధికారులు భావించినప్పటికీ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మరోవైపు డిమాండ్ ఉన్న రూట్లలో ఆర్టీసీ ఏసీ బస్సులను నడపట్లేదనే విమర్శలు వస్తున్నాయి. మెజారిటీ బస్సులను ఐటీ కారిడార్ పరిధిలోనే నడుపుతున్నారని జనం మండిపడుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే మెహిదీపట్నం-సికింద్రాబాద్, ఎల్బీనగర్-సికింద్రాబాద్, మియాపూర్-కోఠి, మెహిదీపట్నం-కోఠి, ఉప్పల్ -కూకట్‌పల్లి రూట్లలో ఏసీ బస్సులు నడపాలని డిమాండ్ ఉన్నా ఆర్టీసీ పట్టించుకోవడం లేదు. ఏసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసీ అధికారులు చెబుతునప్పటికీ ఆశించిన స్పందన రావడం లేదు.

'మహాలక్ష్మి'తో తగ్గిన బస్‌పాసులు

- గ్రేటర్‌లో 40 శాతం తగ్గినట్టు అధికారుల అంచనా
- ప్రస్తుతం 2.82 లక్షల పాస్‌లు

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆర్టీసీ బస్‌పాస్‌లు 40 శాతం తగ్గాయని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. గతంలో హైదరాబాద్ జంటనగరాల్లో ఆర్టీసీ బస్సుల్లో 11 లక్షల మంది ప్రయాణిస్తే, ప్రస్తుతం ఆ సంఖ్య 21 లక్షలకు చేరిందని, నగరంలో 3 నెలలుగా బస్‌